# దశాబ్దాల డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కృషిచేసిన

## ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల రాయగడ రోడ్డు శివారు గల డంపింగ్ యార్డ్ తరలించేందుకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చొరవ తీసుకున్నారని తెలుగు దేశం పార్టీ కార్యవర్గం అన్నారు. డంపింగ్ యార్డ్ ను తరుణి అసోసియేట్స్ కంపెనీ వాళ్లతో తెలుగుదేశం కౌన్సిల్ సభ్యులు మరియు ఇతర నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ లో ఉన్న వ్యర్థాలను రీసైక్లింగ్ చేసేందుకు తరుణి అసోసియేట్స్ కి వర్క్ పర్మిట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. నేటి ( సోమవారం) నుంచే ఈ పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. శాసనసభ్యులు బోనెల విజయచంద్ర ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో అతి కీలక సమస్య అయిన పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో గల డంపింగ్ యార్డ్ క్లీనింగ్ అండ్ రీసైక్లింగ్ ప్రాసెస్ అని, అది నేటికి నెరవేరిందని అన్నారు. శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర ఆదేశాల ప్రకారం ఇదివరకే ఒప్పందం చేసుకున్న తరుణి అసోసియేట్స్ బృందంతో పాటు మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, ఇతర వార్డుల కీలక నాయకులు ఆ ప్రదేశాన్ని ఏజెన్సీ బృందంతో పర్యవేక్షించడం జరిగినదని అన్నారు. గత ప్రభుత్వ అసెంబ్లీ సమావేశాలలో మన గత ప్రజాప్రతినిధులు ప్రవేశపెట్టిన అంశాలు గత ప్రభుత్వపాలనా సమయంలో నెరవేరక, ఈనాటికి పరిష్కారానికి నోచుకుంటున్నందుకు, ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర చేసిన కృషికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ ప్రక్రియలో స్వచ్ఛాంధ్ర మిషన్ తో పాటు భాగస్వామ్యమైన తరుణి అసోసియేట్స్ సిబ్బంది ఈ ప్రక్రియ గూర్చి తెలిపిన వివరాల ప్రకారం , ఇప్పటివరకు కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన సుమారు 20వేల టన్నులకు మించిన వ్యర్థాలను, పర్యావరణ సురక్షిత విధానాల్లో , ప్రాసెసింగ్ చేసి ప్లాస్టిక్, RDL , స్టోన్, పేపర్ వేస్ట్, మెటల్, గ్లాస్ వ్యర్థాలను వేరు చేసి వాటిని రీసైక్లింగ్ పద్ధతిలో ఉపయోగపడే విధముగా ముడిసరుకుగా ఆయా సంబంధిత పరిశ్రమలకు పంపించడం జరుగుతుందని అన్నారు. తద్వారా ఇక్కడ కీలక సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ కు సుమారు 3 నెలలలో పరిష్కారం రానుండడం పార్వతీపురం పట్టణ అభివృద్ధికి, శాసన సభ్యులు చేసిన కృషికి , కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన చేస్తున్న పురోగతికి నిదర్శనం అని అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అలాగే ఇటీవల భువనేశ్వర్ లో జరిగిన సదస్సులో ఒడిస్సా ముఖ్యమంత్రితో జంఝావతి సమస్యపై ఎమ్మెల్యే చర్చించారని అన్నారు. పార్వతిపురం మన్యం జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, పట్టణ కార్యదర్శి మజ్జి సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బెలగాం, బార్నాల సీతారాం, జయప్రకాష్ ,కౌన్సిల్ సభ్యులు టి. వెంకటరావు, ఎం.రవికుమార్, బడే గౌర్నాయుడు,కోరాడ నారాయణ రావు, సీనియర్ నాయకులు డాక్టర్ గరిమెళ్ళ భాను ప్రసాద్, కోలా మధుసూదనరావు, సారికగణేష్, భాష, పారినాయుడు, పాలకొండ రాజశేఖర్, బలగ మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీబి. ఓడిపోతుంది దేశం గెలుస్తుంది

## ఎస్. టి. ఎస్. నాగిరెడ్డి, డిప్యూటీ హెచ్. ఈ. ఓ మహమ్మద్ రఫీ




గుర్రంకొండ
టీబి ఓడిపోతుంది దేశం గెలుస్తుంది అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆదేశాల మేరకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ గుర్రంకొండ మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ కమలాకర్ అధ్యక్షతన విద్యార్థులకు టి. బి ముక్త్ భారత్ కాంపెయిన్ లో భాగంగా క్షయ వ్యాధి పై డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు. టి. బి. వ్యాధి గ్రస్థులు ప్రపంచంలో ఉన్న దేశాలాన్నిటిలో కన్నా భారతదేశం లోనే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. ఈ వ్యాధి ఒకరి నుండి ఇంకొకరికి గాలి ద్వారా తుంపరల ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఒక సూక్ష్మ క్రిమి ద్వారా వస్తుంది. రెండు వారాలకు పై బడి దగ్గు ఉండుట, ఛాతిలో నొప్పి, గస, ఆయాసం, గళ్ళ పడుతది, రక్తం గళ్ళ లో పడుతది, రాత్రి పూట జ్వరం వచ్చుట వంటి లక్షణాలు ఉంటే టి. బి వ్యాధి అని అనుమాన పడి ప్రభుత్వ ఆస్పత్రి లో గళ్ళ పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. వ్యాధి నిర్ధారణ ఐతే ఆరు నెలలు మాత్రలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. మరియు ప్రధానమంత్రి పోషన్ యోజన పథకం కింద మంచి పౌష్టికహారం తినడానికి నెలకు రు 1000/-వారి ఖాతా లో జమ చేస్తారణి తెలిపారు. సై. టీబి పరీక్షలు క్షయ రోగి భందువులు ఏ. ఎన్. ఎమ్ దగ్గర చేయించుకుని ఒకవేళ పాజిటివ్ వస్తే టి. బి రాకుండా భవిష్యత్ లో మూడు నెలలు మాత్రలు తినాలని అన్నారు.టి. బి. రోగులకు పౌష్టికాహారం ఇవ్వడానికి దాతలు ముందుకు రావాలని కో రారు.అనంతరం ఇద్దరు విద్యార్థులు టి. బి. కేసులను దత్తత తీసుకొని వారికి ఆరు నెలలకు గాను పౌష్టికాహరము కొరకు నెలకు రు 500/-ఇచ్చుటకు ముందుకు వచ్చారు. వారిని అభినందిచడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కమలాకర్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ఎస్. టి. ఎస్ నాగిరెడ్డి, పర్యవేక్షకులు మహబూబ్ బాషా, సి. హెచ్. ఓ మహేష్, చంద్రకళ,ఏ. ఎన్. ఎమ్ జయలక్ష్మి,,ఆశా కార్యకర్త సుమతి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కలు



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:** ఊర కుక్కల నుండి ప్రజల ప్రాణాలు రక్షించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఓబిసి పార్వతిపురం మండలం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు డిఆర్డిఏ పిడి ఎం. సుధారాణి తో జిల్లాలో ప్రజలను వేధిస్తున్న వీధి కుక్కల బాధలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వీధి కుక్కల విషయమై జంతు హింస నిరోధక చట్టం 1960, జంతు సంరక్షణ (కుక్కలు) నియమాలు 2001 చట్టాలు అమలు కావడం లేదు అన్నారు. ఆయా చట్టాల ప్రకారం వీధి కుక్కలను క్రిమిరహితం చేసి, టీకాలు వేయించి వాటి సంఖ్యను నియంత్రించాలన్నారు. వాటి రాగనిరోధక శక్తి పెంచడం ద్వారా ర్యాబిస్ నుండి దూరం చేయొచ్చు అన్నారు. అటువంటి చర్యలు జిల్లాల్లో లేకపోవడంతో వీధి కుక్కలు పట్టణాలతో పాటు గ్రామాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగాడుతూ ప్రజలపై, పశువులపై దాడులు చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలపై దాడులు చేసి గాయపరుస్తున్నాయన్నారు. ఇటీవల పార్వతీపురం కొత్తవలసలోని నాలుగేళ్ల రోహిత్ అనే బాలుడు వీధి కుక్కలు కరవడం వలన రాబిస్ తో మృతి చెందాడన్నారు. ఆ తల్లిదండ్రులకు తీరని గర్భ శోకం మిగిలింది అన్నారు. అదే జిల్లాలో కుక్కలకు రాబిస్ వ్యాక్సిన్ వేసి ఉంటే కుక్క కరిసినా సరే మృతి చెందే పరిస్థితి వచ్చేది కాదన్నారు. అంతేకాకుండా జిల్లాలో ప్రజలు నిత్యం కుక్క కాటుకు బలవుతున్నారన్నారు. కాబట్టి తక్షణమే వీధి కుక్కల బారి నుండి ప్రజల ప్రాణాలను రక్షించాలన్నారు. జిల్లాలో జంతు హింస నిరోధక చట్టం 1960, జంతు సంరక్షణ (కుక్కలు) నియమాలు 2001 చట్టాలు పక్కాగా అమలు చేసి ఊర కుక్కల నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన ఆమె మున్సిపల్ కమిషనర్ తో పాటు జిల్లా పంచాయతీ అధికారికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# గిరిజన విద్యార్థి,ఉపాధ్యాయుల పై వివక్ష చూపుతున్న డిఈవో మాకొద్దు

## పలు గిరిజన సంఘాలు డిమాండ్



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:** పార్వతీపురం మన్యం జిల్లా కు రెగ్యులర్ డీఈవో ను వారం రోజుల్లో నియమించాలని గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన విద్యార్థీ సంఘం, ట్రైబల్ రైట్స్ ఫోరం, గిరిజన అభ్యుదయ సంఘం,గిరిజన నిరుద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో డీఆర్ఓ హేమలత కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు పాలక రంజిత్ కుమార్,పల్ల సురేష్,ఇంటికొప్పల రామకృష్ణ,ఆరిక చంద్ర శేఖర్, శంకర్రావు,దుక్క సీతారాం,రొబ్బ లోవరాజు, చెల్లూరి సీతారాం,జట్ల బంగార్రాజు లు మాట్లాడుతూ ఇన్ ఛార్జ్ డీఈవో రాజ్ కుమార్ గిరిజన ఉపాధ్యాయులను , గిరిజన విద్య పట్ల చిన్నచూపు చూస్తున్నారని వివరించారు.వరుసగా పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన జిల్లా కు రెగ్యులర్ డీఈవో ను నియమించాలని డిమాండ్ చేశారు.వారం రోజుల్లో రెగ్యులర్ డీఈవో ను నియమించాలని లేదంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని తెలిపారు.గిరిజన ఉపాధ్యాయులను , గిరిజన విద్య పట్ల చిన్నచూపు చూస్తున్నారని వివరించారు.వరుసగా పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన జిల్లా కు రెగ్యులర్ డీఈవో ను నియమించాలని డిమాండ్ చేశారు.వారం రోజుల్లో రెగ్యులర్ డీఈవో ను నియమించాలని లేదంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని తెలిపారు.

# కుప్పం ఎన్ కొత్తపల్లి సచివాలయంలో

## యూరియా పంపిణి...



**కుప్పం సెప్టెంబర్ 08 /(ఏల్లో సింగం)** కుప్పం ఎన్ కొత్తపల్లి సచివాలయంలో సబ్సిడీ యూరియాను కొత్తపల్లి రైతు కేంద్రంలో రైతులకు పంపిణీ చేయవలసిందిగా ఏవో తెలిపారు కావున యూరియా కావలసిన రైతులు పంట నమోదు కచ్చితంగా చేసుకోవాలి చేసుకున్న రైతులు ఆధార్ జిరాక్స్ పాసుబుక్ జిరాక్స్ తీసుకొని రావలెను ఒక్క రైతుకు ఒక్క బ్యాగ్ మాత్రం ఇవ్వబడును. కావున అందరూ దయచేసి సహకరించవలసినదిగా రైతులకు తెలియజేయడం జరిగింది.

# రాష్ట్రంలో రైతులకు సరిపడిన యూరియా అందుబాటులో ఉంది

## వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

- **రైతులు అందోళన చెందొద్దు శ్రీకాకుళం రూరల్ మండలం తండేవలసలో రైతులకు ఎరువులు పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**
- **గత ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను విస్మరించింది**
- **కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవం**
- **ప్రతీ రైతు కావలిసిన ఎరువులును మూడు విడతల్లో తీసుకోవచ్చును**
- **రాష్ట్రంలో 83 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉంది**
- **కేంద్ర ప్రభుత్వం రబీకి 9.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించింది**
- **జిల్లాలో ఎరువుల నిల్వలు పుస్కాలంగా ఉన్నాయి.**

శ్రీకాకుళం ఎల్లో సింగం

రైతుకు ప్రస్తుతం సరిపడ యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం తండేవలస గ్రామంలో సోమవారం రైతు సేవాకేంద్రాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు ఎరువులు పంపిణీ చేశారు.ఆనంతరం రైతులను ఉద్దేశించి మంత్ర మాట్లాడుదూ రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొరత లేదనిఅని అన్ని జిల్లాల్లో సరిపడ యూరియా నిల్వలు ఉన్నాయని జిల్లాలో 23 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. త్వరలో మరో 3 వేల మెట్రిక్ టన్నులు రానున్నాయని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌కు కూడా రాష్ట్రానికి 9.50 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను కేటాయించడానికి కేంద్రం అంగీకరించిందని, కాబట్టి రబీ కోసం ఇప్పుడే ఎరువులు నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేదని రైతులకు సూచించారు. రైతులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.యూరియా అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివిధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహా సోషల్ మీడియాలో వచ్చే వ్యతిరేక వార్తలు,కథనాలు అవాస్తవమని అన్నారు.అంతేగాక అన్ని రైతు సేవా కేంద్రాలు,పిఏసిఎస్లు తదితర చోట్ల రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరికి అవసరమైనంత యూరియా మూడు విడతల్లో అందేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.యూరియా సరఫరాలో అక్రమాలకు అవకాశం లేకుండా పారదర్శకంగా రైతులకు ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాకు మరో రెండు రోజుల్లో 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుందని అన్నారు. ఎరువుల సమాచారాన్ని తెలుసుకునేందుకు అన్ని జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఏడాది అంతటికి ఒకేసారి నిల్వ చేసుకోవాలనే ఆలోచన తోనే ఈ సమస్య తలెత్తుందని అన్నారు. ఎకరాకు 25 కేజీల యూరియా వాడాలి. దీనితో కూడా అదే దిగుబడి వస్తుందని ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని 25 కేజీలు చొప్పున మూడు విడుదలకు అందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాస్త్రజ్ఞుల సూచనలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయని గుర్తుచేశారు. దేశంలో దీనికి సంబందించిన సర్వేలు నిర్వహించి ఇటువంటి ఆలోచనలు చేశాయని అన్నారు. గతం కంటే ఈ ఏడాది 70%మార్కఫెడ్ కు, 30%ప్రైవేట్ దుకానాలకు కేటాయించింది



దేశంలో ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని అన్నారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు చేపదుతున్నామని అన్నారు. ఇప్పటికే డ్రోన్‌ల్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా ప్రైవేట్ డీలర్లు ఎరువులతో పాటు ఇతర వస్తువులను బలవంతంగా అమ్మడానికి ప్రయత్నిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్,ఆర్డీవో సాయి ప్రత్యూష, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్, జిల్లా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, తహసీల్దార్ గణపతి, ఎంపీడీవో శైలజ, మాజీ ఎంపీపీ గొండు జగన్నాథరావు,సర్పంచ్ కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

**గత ప్రభుత్వం రైతు ప్రయోజనాలను విస్మరించింది**

గత ప్రభుత్వం రైతు ప్రయోజనాలను విస్మరించిందని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.గతంలో ఉల్లి ,మామిడి ధర తగ్గిన పట్టించుకొలేదని అన్నారు. కిలో రూ.2 వరకు పడిపోయనా పట్టించు కోలేదని అన్నారు. నేడు నీతి వాక్యాలు మాట్లాడుతున్నారని అన్నారు. ఎరువులు దొరకడం లేదని అసత్య ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. తగ ప్రభుత్వం రైతులకు ఆదుకునే ప్రయత్నం కూడా చేయలేదని ఆరోపించారు. రైతులకు కోసం ఒక్క యాంత్రీకరణ పరికారాలు కూడా పంపిణీ చేయలేదని, రైతుల కోసం ఒక్క రూపాయాకూడా కర్చు పెట్టలేదని విమర్శించారు. రాష్ట్రంలో వర్షాబావం కారణంగా ఉల్లి పంట అనుకున్న సమయం కంటే ముందే తీయడంతో కొంత ఇబ్బంది వచ్చిందని, రైతుల ప్రయోజనం దృష్టిలో ఉంచుకుని కిలో రూ. 12 ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రైతులకు నష్టం జరగకుండా ఉంటేందుకు రైతల నుంచి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. ఐదేళ్ల పాటు రైతులను నమ్మించి మోసం చేశారనిమండి పడ్డారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

రంపచోడవరం సెప్టెంబర్ 8 (ఎల్లో సింగం ప్రతినిధి )

:అల్లూరిసీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం,గరుగుబిల్లి, గుమ్మకోట పంచాయతీ లో స్టేట్ ఎస్సి సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ పెరుమాళ్ళ నిర్మలలి ఆధ్వార్యంలో స్మార్ట్ కార్డు పంపిణీ...ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు మరియు అరకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ గౌ.శ్రీ.బి కిడారి శ్రావణ్ కుమార్ గారు ఆదేశాలు మేరకు...పండుగ వాతావరణంలో ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ అందజేస్తూ... గత మూడు నెలలుగా 65 సవంత్సరముల పైబడిన వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెల ఐదు రోజులు ముందుగా వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందజేస్తున్నామన్నారు.. సెప్టెంబర్ 15 లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ కార్డులు పంపిణీ. కార్డులోని %ఌ=% కోడ్ స్కాన్ చేస్తే లబ్ధిదారుడు ఎప్పుడు సరుకులు తీసుకున్న సమాచారం వెంటనే ప్రభుత్వానికి చేరుతుంది...బిఈ కార్యక్రమంలో గరుగుబిల్లి, గుమ్మకోట సచివాలయ సిబ్బంది,పంచాయతీ %ఎ=ా% కోటిబాబు సేల్స్ మెన్ అప్పలస్వామి గారు, సర్పంచ్ మధులత ఎంపీటీసీ తవిటి నాయుడు, స్టేట్ ఎస్సి సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ పెరుమాళ్ళ నిర్మల సర్పంచ్ పాంగి అప్పారావు, %జుశ వీుజ% కొండమ్మ, సన్నీ బాబు,క్లస్టర్ ఇంచార్జి బిడ్డ మహేష్, పంచాయతీ అధ్యక్షులు కొర్రా సోము సోములు, సాయి,గన్నరావు, పాడిశెట్టి సునీత, నానాజీ, వార్డ్ మెంబెర్




శారదా, యూత్ కమిటీ ప్రెసిడెంట్ భీమరాజు, రమేష్, అశోక్,రాజు గ్రామ పెద్దలు,గ్రామస్తులు నాయకులు పాలుగోన్నారు..

# జిల్లా కలెక్టర్‌ని కలసిన రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి

**-గిరిజనుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తా**

**-రంపచోడవరం ఐటీ డీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్**

రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):

రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సోమవారం మర్యాద పూర్వకంగా అల్లూరి సీతా రామరాజు జిల్లా (పాడేరు) జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.2022 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన స్మరణ్ రాజ్ తెలంగాణ రాష్ట్రంలోని విద్యానగర్ కు చెందినవారు. నూజివీడు సబ్ కలెక్టర్గా పనిచేస్తు




రంపచోడవరం ప్రాజెక్టు అధికారిగా పదోన్నతి పొందియున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి కాఫీ హౌస్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారికి ఈరోజు కలవడమైందన్నారు. జిల్లా కలెక్టర్ ఐటిడిఏ రంపచోడవరం గురించి వివరించారని. జిల్లా కలెక్టర్ సూచనలు ఆదేశాలు అమలు చేసి గిరిజన అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.గిరిజన ప్రాంతంలో విధులు నిర్వహించడం తనకు చాలా తృప్తి నిస్తుందన్నారు. గిరిజన ప్రాంతాల, గిరిజనుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. అలాగే గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ అభివృధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టనున్నట్లు, అలాగే విద్య వైద్యం రహదారుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు.జిల్లా కలెక్టర్ సూచనలు ఆదేశాలు అమలు చేసి గిరిజన అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.గిరిజన ప్రాంతంలో విధులు నిర్వహించడం తనకు చాలా తృప్తి నిస్తుందన్నారు. గిరిజన ప్రాంతాల, గిరిజనుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. అలాగే గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ అభివృధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టనున్నట్లు, అలాగే విద్య వైద్యం రహదారుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు.

# దోమల నివారణకు గంభూసియా చేపలు ఒక సహజ పరిష్కారం... డాక్టర్ క్రాంతి సౌజన్య

దేవీపట్నం సెప్టెంబర్ 8 (ఎల్లో సింగం ప్రతినిధి):

డెంగ్యూ, మలేరియా, చికున్‌గునియా వంటి వ్యాధులను వ్యాప్తి చేసే దోమల నియంత్రణకు గంభూసియా చేపలు (మస్కిటో ఫిష్) ఒక ప్రభావవంతమైన సహజ మార్గమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ చేపలు దోమల లార్వాలను ఆహారంగా తీసుకుంటాయి. ఒక గంభూసియా చేప రోజుకు సుమారు 100 నుండి 300 దోమల లార్వాలను తినగలదు.రసాయనాలతో కూడిన క్రిమిసంహారకాలకు బదులుగా, పర్యావరణానికి హాని కలిగించని ఈ చేపలను చెరువులు, బావులు, నీటి నిల్వ ట్యాంకులు మరియు మురుగు కాలువల్లో వదలడం ద్వారా దోమల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించవచ్చు. తక్కువ ఆక్సిజన్ ఉన్న నీటిలో కూడా ఇవి జీవించగలవు.ప్రజారోగ్యాన్ని కాపాడటంలో భాగంగా, ప్రభుత్వ ఆరోగ్య విభాగాలు తరచుగా ఈ చేపలను వ్యాధులు ప్రబలే కాలంలో నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో వదులుతున్నాయి. ఇంటి



పరిసరాల్లోని నీటి నిల్వల్లో ఈ చేపలను పెంచడం ద్వారా దోమల బెడదను సులభంగా అరికట్టవచ్చని అధికారులు తెలియజేస్తున్నారు. “నీటిలో గంభూసియా చేపలను వదిలి, దోమల వ్యాప్తిని తగ్గించి, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం” అని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.

# బాధితులకు అన్నిరకాలుగా ఆదుకుంటాం...

## రంపచోడవరం ఎమ్మెల్యే, ఎం శిరీష దేవి విజయ్ భాస్కర్....

- అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసర సరుకులు, బియ్యం, దుస్తులు పంపిణీ
- మృతుల కుటుంబాలకు రూ :25,000/-ల చొప్పున నగదు పంపిణీ చేసిన ఎమ్మెల్యే,





రంపచోడవరం ఎల్లో సింగం,
బాధితులను ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం శిరీష దేవి విజయ్ భాస్కర్ అన్నారు. మండలంలో చీడిపాలెం, నిమ్మలపాలెం, ఇసుకపట్ల గ్రామాల్లో ఆమె సోమవారం మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్ సౌజన్యంలో పర్యటించారు. తొలుత ఇటీవల కాలంలో అగ్నిప్రమాదంలో గృహాలు కాలిపోయి సర్వం నష్ట పోయిన బాధితులైన మడకం సూర్య కూమరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బలిజ నాగిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేసి బాధితుకు పక్కా గృహాలు త్వరగా మంజూరు చేయాలని గృహ నిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు వెంటనే స్పందించి సత్వరచర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అనంతరం ఇసుకపట్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన విద్యార్థి విండెల వారి తల్లి దండ్రులైన సత్తిబాబు, బాపనమ్మ లను పరామర్శించి ప్రభుత్వం తరుపున జీవనోపాధి నిమిత్తం ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కొరకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మారేడుమిల్లి మండలంలో ఇటీవల మృతి చెందిన గొందివాడ విద్యార్థిని చెదల మారేడుమిల్లి మండలంలో ఇటీవల మృతి చెందిన గొందివాడ విద్యార్థిని చెదలదివ్యతేజ తల్లిదండ్రులైన చెదల ధర్మారెడ్డి,వెంకట లక్ష్మిలను పరామర్శించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆయా కుటుంబాలకు ఆమె చెరుకో రూ :25,000/-లు చొప్పున నగదు సాయం చేసారు. కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. ఉన్నతా ధికారుల దృష్టిలో పెట్టి కుటుంబాలకు ఆర్థిక భద్రత ఉండేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు విజయ్ భాస్కర్, ఎస్టీ కమిషన్ మెంబర్ జి. సునీత, AMC వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, మండలపార్టీ కార్యదర్శి కె. నాగన్న, సీనియర్ నాయకులు పండా బాబీ, మాజీ సర్పంచ్ నిరంజనీదేవి, క్లస్టర్ ఇంచార్జి కారం సింహాచలం, సీతపల్లి గుడి దేవస్థానం చైర్మన్ కుంజం బాపన్న దొర, సీతపల్లి దేవస్థానం మెంబర్ సిద్దా వెంకన్న, యువజన నాయకులు రాజు, గ్రామ కార్యదర్శి సూరిబాబు, మారేడుమిల్లి మండలపార్టీ అధ్యక్షులు గురుకు శేషుకుమార్, పల్లాల రాజ్ కుమార్ రెడ్డి, దూడ ప్రణీత్, ఎంపీటీసీ కొరగని సువర్ణ రాజు, పుల్లంగి సర్పంచ్ వీరవల్లి జార్జి బాబు, మాజీ మండలపార్టీ అధ్యక్షులు పుత్సలగురునాధ రెడ్డి, కె. సన్యాసి రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు కట్రం సోమరాజు దొర, యూనిట్ ఇంచార్జి అందాల సూర్యనారాయణ రెడ్డి, బీసీ మైనార్టీ నాయకులు షేక్ సుభాన్, అప్పాజీ, జనసేన నియోజకవర్గం నాయకులు కె. రాజశేఖర్ రెడ్డి, పి. శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు మళ్ళా దుర్గా ప్రసాద్, రంపచోడవరం తహసీల్దార్ బాలాజీ, గృహ నిర్మాణశాఖ అధికారి సత్యనారాయణ, సర్పంచ్ చెదల దేవి, రెవిన్యూ సిబ్బంది ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రధానం చేద్దాం చిరంజీవులుగా ఉందాం

## డిప్యూటీ. హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ







కలికిరి.ఎల్లో సింగం
నేత్రధానం చేద్దాం -అమరజీవి గా ఉందాం అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. జాతీయ నేత్రధాన పక్షోత్సావాలలో (ఆగష్టు 25నుండి సెప్టెంబర్ 8వరకు )భాగంగా డి. ఎమ్. హెచ్. ఓ వారి ఆదేశాల మేరకు జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కమలాకర్ అధ్యక్షతన మండల కేంద్రం లోని జూనియర్ కళాశాల విద్యార్థులకు నేత్రధానం యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత, ఎవరు నేత్రధానం చేయవచ్చు, ఎవరిని సంప్రదించాలి అనే అంశాలపై డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ. హెచ్. ఈ. ఓ మహమ్మద్ రఫీ మాట్లాడుచు మనదేశం లో నేటికీ 1.2మిలియన్ ల మంది కార్నియల్ అందత్వం తో బాధ పడుచున్నారని, ప్రతీ సంవత్సరము 20వేల నుండి 30వేల కొత్త కేసులు ఈ కార్నియల్ అందత్వ%శీ% తో నమోదు అవుచున్నాయి. కార్నియ అంటే కంటి నల్ల గుడ్డు పైన పారదర్శకంగా ఉండే పొర. ఈ పొరకు ఏదైనా గాయం అయి లేదా అంటు వల్ల స్వచ్ఛత పోతే కంటి చూపు పాక్షికంగా లేదా పూర్తిగా పోయి అందత్వం వస్తుంది. దీనినే కార్నియల్ బ్లాయిండ్నెస్ అంటారు. ఈ కార్నియల్ అందత్వానికి కారనాలు కార్నియాకు దెబ్బ లేదా గాయం కావడం, పోషకాహార లోపం, అంటువ్యాదులు సంభవించడం, రసాయనిక చర్యల వల్ల జరుగు ప్రమాదాలు, జన్యు పరమైన జబ్బులు, ఆపరేషన్ తరువాత వచ్చే ఇన్ఫెక్షన్లు కావచ్చు. పోగొట్టుకున్న కంటి చూపును చికిత్స ద్వారా లేదా నేత్ర దానం ద్వారా పొందవచ్చు. కార్నియల్ అందత్వం నివారించతగినది లేదా చికిత్స చేయతగినది. నేత్రధానానికి అర్హత ఏ వ్యక్తి అయినా స్త్రీ కానీ పురుషుడు కానీ ఏ మతానికి చెందిన వారైనా నేత్రధానం చేస్తున్నట్టు ప్రకటించిన లేదా ప్రకటించక పోయిన కళ్ల ను దానం చేయవచ్చు. నేత్రధానం చేయుటకు సమీపంలో ఉన్న కంటి బ్యాంకు వారిని సంప్రదించాలి. ఏ వయసు వారైనా,కళ్ళజోడు పెట్టుకునే వారు, షుగర్ బి. పి, ఉబ్బసం వ్యాధులతో బాధపడే వారు నేత్రధానానికి అర్హత ఏ వ్యక్తి అయినా స్త్రీ కానీ పురుషుడు కానీ ఏ మతానికి చెందిన వారైనా నేత్రధానం చేస్తున్నట్టు ప్రకటించిన లేదా ప్రకటించక పోయిన కళ్ల ను దానం చేయవచ్చు. నేత్రధానం చేయుటకు సమీపంలో ఉన్న కంటి బ్యాంకు వారిని సంప్రదించాలి. ఏ వయసు వారైనా,కళ్ళజోడు పెట్టుకునే వారు, షుగర్ బి. పి, ఉబ్బసం వ్యాధులతో బాధపడే వారు కూడా నేత్ర దానం చేయవచ్చు. కంటి శుక్లల ఆపరేషన్ చేయించుకున్న వారు కూడా నేత్రధానం చేయవచ్చు. ఈ దానం చేయుటకు ఒకే ఒక షరతు ఏమంటే కార్నియ స్వచంగా, ఆరోగ్యాంగా ఉండాలి.మరణించిన ఆరు గంటల లోపు నేత్రలను తీయవలసి ఉంటుంది. అందుకే చనిపోయిన వెంటనే దగ్గర లోని ఐ బ్యాంకు వారికి సమాచారం ఇవ్వాలి. మరణించిన వ్యక్తి వద్ద ఫ్యాన్ లు ఆపి వేయాలి. ఏ. సి. లేదా కూలర్ లు ఆన్ చేసి ఉంచాలి. తడపిన దూది ని ఐస్ తో పాటుగా మూతబడిన కంటి పైన ఉంచాలి. తలకింద తలగడ పెట్టి తల ఎత్తు గా ఉండేలా చూడాలి. నేత్రధానం చేసిన వ్యక్తి నుండి రక్త పరీక్ష కు గాను 10ఎమ్. ఎల్ రక్తాన్ని తీస్తారు. శిక్షణ పొందిన వ్యక్తి స్టేరైలు పద్ధతి ద్వారా కళ్ళను బయటకు తీస్తారు. దీనివల్ల ముఖం పై ఎలాంటి మచ్చ పడదు. ముఖం వికృతంగా మారదు. నేత్రధానం వల్ల ఇద్దరు దృష్టి హీనులకు నేత్ర జ్యోతి లభిస్తుంది. ఎందుకంటే అందత్వం లో గల ఒక వ్యక్తి కి, దానం లభించిన ఒక కన్నుని మాత్రమే దానంగా ఇవ్వడం జరుగుతుంది. కంటి బ్యాంకు లో ఉన్న వెయిటింగ్ లిస్ట్ ప్రకారం అవసరం ఉన్న రోగికి కబురు పెట్టడం జరుగుతుంది. దానం చేయబడిన నేత్రాలను ఎన్నడూ అమ్మడం జరగదు.కార్నియ పొందిన వ్యక్తి పేరును రహస్య%శీ%గా ఉంచుతారు. కావున నేత్రధాన ఉద్యమం లో పాల్గొని ప్రజలను చైతన్యం చేద్దాం.ఈ సంవత్సరము తీమ్ నేత్రధానం చేద్దాం ప్రతీ రోజు హీరోలుగా ఉందాం.నేత్రదానాన్ని కుటుంబ వారసత్వంగా పాటించి ఇద్దరి అంధులకు చూపుని ఇద్దాం.అనంతరం నేత్రధాన అవగాహనా ప్రతిజ్ఞ ను విద్యార్థులు చే చేయించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కమలాకర్, అధ్యాపకులు, టి. బి. పర్యవేక్షకులు, మహబూబ్ బాషా,నాగిరెడ్డి, సి. హెచ్. ఓ లు మహేష్, చందన,ఏ. ఎన్. ఎమ్ జయలక్ష్మి, ఆశాకార్యకర్త, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం మా పొట్ట కొడుతోంది: ఆటో డ్రైవర్ల ఆవేదన





దేవీపట్నం సెప్టెంబర్ 8 (ఎల్లో సింగం ప్రతినిధి):
సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలోని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం వల్ల తాము రోజువారీ ఆదాయం కోల్పోయి కుటుంబ పోషణ భారంగా మారిందని, రోడ్డున పడ్డామని వాపోయారు.సోమవారం దేవీపట్నం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఓ యూనియన్ అధ్యక్షులు తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ, “కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన శ్రీ శక్తి పథకం వల్ల కార్మికులందరూ ఉపాధి కోల్పోయారు. మా కుటుంబాలు గడవడం కష్టంగా ఉంది,” అని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఉపాధి కోల్పోయిన ప్రతీ ఆటో డ్రైవర్ కుటుంబానికి నెలకు రూ. 25,000 ఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యపై గతంలో అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేదని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తమ గోడును అర్థం చేసుకుని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.“కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన శ్రీ శక్తి పథకం వల్ల కార్మికులందరూ ఉపాధి కోల్పోయారు. మా కుటుంబాలు గడవడం కష్టంగా ఉంది,” అని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఉపాధి కోల్పోయిన ప్రతీ ఆటో డ్రైవర్ కుటుంబానికి నెలకు రూ. 25,000 ఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యపై గతంలో అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేదని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తమ గోడును అర్థం చేసుకుని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసీల్దార్‌కు అందజేశారు.

# తొలిసారి ఎమ్మెల్యే అయినా.. పరిణితితో వ్యవహరిస్తున్న దగ్గుపాటి

- అన్నీ తానై ముందుండి నడిపిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- రాష్ట్ర స్థాయి కార్యక్రమం కావటంతో ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రతిష్టాత్మకం
- 5రోజులుగా రాత్రింబవళ్లు సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ఏర్పాట్లలో బిజీ బిజీ
- ఓవైపు సభ నిర్వహణ.. ఇంకో వైపు మంత్రుల పర్యటనలు
- కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుంటూ.. సొంత నియోజకవర్గంలో జన సమీకరణ





అనంతపురం ఎల్లో సింగం

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న భారీ బహిరంగసభ. మూడున్నర లక్షల మంది జనం హాజరయ్యే సభ. సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని దేశానికి తెలిసేలా చెప్పబోతున్న సభ. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో పాటు 164మంది ఎమ్మెల్యేలు 23మంది ఎంపీలు, ఎమ్మెల్సీలు ఒక వేదికపై కనిపించే సభ. అంతటి ప్రతిష్టాత్మకమైన సభ నిర్వహణ బాధ్యతలు కొత్తగా ఎమ్మెల్యే అయిన వ్యక్తి తన భుజస్కందాల మీద వేసుకున్నారు. అనంతపురంలో ఈనెల 10న జరగబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభను దిగ్విజయం చేసేందుకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇంత పెద్ద సభను గతంలో ఎప్పుడూ నిర్వహించలేదు. పార్టీ, ప్రభుత్వ అండదండలు ఉన్నా.. ఒక కొత్త ఎమ్మెల్యే ఇది డీల్ చేయడం అంటే ఆషామాషీ విషయం కాదు. కానీ ఎమ్మెల్యే దగ్గుపాటి మాత్రం ఎంతో పరిణితితో వ్యవహరిస్తూ ఈ సభ ఏర్పాట్లను చేస్తున్నారు. గత ఐదు రోజులుగా ఆయన రాత్రింబవళ్లు ఈ సభ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ముఖ్యమంత్రి సహా ఇంత మంది సభకు రానుండటంతో ఓ వైపు ప్రభుత్వ అధికారులు, పోలీసులతో సమన్వయం చేసుకుంటున్నారు. ఇక ఎన్డీఏ పక్షాలను కలుపుకుని ఈ సభను నిర్వహించాల్సి ఉంది. అందుకే బీజేపీ, జనసేన పార్టీ నాయకులకు ప్రాధాన్యం తగ్గకుండా వారి భాగస్వామ్యం చేసుకుంటున్నారు. ఇటు ఈ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఏకంగా 10మందికి పైగా మంత్రులు జిల్లాలోనే మకాం వేశారు. వీరందరితో ఎప్పటికప్పుడు కోఆర్డినేషన్ చేసుకుంటూ.. సభ ఏర్పాట్లను చూస్తున్నారు. అంతే కాకుండా మంత్రులు ఆతిథ్యాలు ఇతర వాటి బాధ్యతలు కూడా ఆయన మీదనే ఉన్నాయి. ఇలాంటి వాటిన్నింటినీ చూసుకుంటూనే తన సొంత నియోజకవర్గంలో జన సమీకరణ పై కూడా దగ్గుపాటి ప్రసాద్ సీరియస్ గా ఫోకస్ చేశారు. లక్ష మంది తగ్గకుండా అర్బన్ నుంచి ఉండేలా ప్రణాళికలు చేసుకుంటూ పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. గత ఐదు రోజుల్లో ఆయన కనీసం రోజు రెండు మూడు గంటలు కూడా నిద్రించడం లేదు. అర్ధరాత్రి వేళ కూడా ఒక్కరే వచ్చి సభ ఏర్పాట్లను చూస్తున్నారు. ఈనెల 10న సభకు వచ్చే వారికి వసతి ఇతర వాటిని కూడా ఆయన దగ్గరుండి చూస్తున్నారు. ఏదేమైనా ఈ సభ నిర్వహణ ఎమ్మెల్యే దగ్గుపాటికి ఛాలంజింగ్ మారింది. ఆయన కూడా ఎక్కడా తగ్గకుండా ఎంతో పరిణితితో ముందుకు సాగుతున్నారు.

# అనంతపురంలో చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభ ఉండాలి

- సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు
- అర్బన్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కీలక సమావేశం
- సమావేశంలో పాల్గొన్న కో-ఆర్డినేషన్ సభ్యులు, అబ్జర్వర్లు ఇతర ముఖ్య నాయకులు
- క్షేత్రస్థాయిలో వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలన్న దగ్గుపాటి



అనంతపురం ఎల్లో సింగం

అనంతపురం అర్బన్ నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోయే విధంగా సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ఉండేలా కృషి చేద్దామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, క్లస్టర్లు, ముఖ్యనాయకులతో చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి, కర్నూలు అర్బన్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అప్కాబ్ ఛైర్మెన్ గన్ని వీరాంజనేయులు, అనంతపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు లక్ష్మీనారాయణలతో కలిసి సమావేశం నిర్వహించారు. నియోజక వర్గంలోని 50డివిజన్లు, నాలుగు పంచాయతీల పరిధిలో జన సమీకరణ గురించి చర్చించారు. ఒక్క అనంతపురం నియోజకవర్గం నుంచే లక్ష మంది వచ్చే ప్రణాళికలు చేసినట్టు ఒక్క అనంతపురం నియోజకవర్గం నుంచే లక్ష మంది వచ్చే ప్రణాళికలు చేసినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు 164మంది ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని.. దీనిని విజయం చేసే బాధ్యత మన మీద ఉందన్నారు. ఇందులో ప్రతి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జిలదే కీలక పాత్ర ఉంటుందన్నారు. ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఈ రెండు రోజులు జనం మధ్యనే ఉంటూ..సభకు వచ్చే విధంగా చూడాలన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం కనిపించకూడదన్నారు. మరోవైపు క్షేత్ర స్థాయిలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారానికి తెర దించాల్సిన బాధ్యతగా మన మీదనే ఉందన్నారు. ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని.. క్షేత్రస్థాయిలో దీనిని తిప్పికొట్టాలన్నారు. లక్ష మంది మన టార్గెట్ అని.. అంతకు మించి జనం వచ్చేలా చూసి నియోజకవర్గంలో టీడీపీ బలాన్ని చూపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

# రైతులందరికీ ఎరువులు అందిస్తాం

## ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

రైతులందరికీ సకాలంలో ఎరువులు అం దించి ఆదుకోవడమే ధ్యేయంగా కూట మి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. బొబ్బిలి వ్యవ సాయ మార్కెట్ కమిటీ సర్వసభ్య స మావేశం కార్యాలయంలో సోమవారం నిర్వహించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిపల్లి వెంకట నాయు డు అధ్యక్షతన నిర్వహించిన బొబ్బిలి నియోజకవర్గం సాధారణ సర్వసభ్య స మావేశంలో ఆయన పాల్గొని మాట్లాడు తూ ఈ సమావేశంలో ప్రధానంగా మా ర్కెట్ కమిటీ సభ్యుల బాధ్యతలపై అవ గాహన కల్పించుకుని, అధికారులతో చర్చించి వార్షిక ఆదాయ మార్గాలు మరియు ఆదాయ అభివృద్ధి కోసం నిర్ణయాలను తీసుకోవాలని అన్నారు. రైతులకు ఉపయోగపడే ఏఎంసీ ద్వారా రైతులకు కల్పించాల్సిన మౌళిక సదు పాయాలు గరించి అధికారులతో చర్చిం చాలని అన్నారు.ఏఎంసీ ద్వారా రైతుల అభివృద్ధి కోసం పనిచేయాలనేదే తమ ఆకాంక్ష అని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.అందుకు ఏఎంసీ చైర్మన్, మ రియు డైరెక్టర్లు అందరూ పూర్తి సహకా రం అందిస్తారనే నమ్మకం తనకు ఉంద ని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ ముఖ్యంగా, ఎరువుల లభ్యతపై ప్రతిపక్షం వారు చేస్తున్న అస త్య ప్రచారాన్ని ఖండిస్తూ, ఎరువుల సర ఫరా కోసం తమ ప్రభుత్వం చేస్తున్న కృ షిని గురించి వివరించారు. రాష్ట్ర ప్రభు త్వం రైతులకోసం కావలసిన ఎరువులు సేకరించిందని ఆయన అన్నారు,రైతు లకు ఎరువులు సమృద్ధిగా సరఫరా జరుగుతుందని ఎమ్మెల్యే బేబినాయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, ఎంపీపీ నర్సుపల్లి వెంకటేష్, బేతనపల్లి శ్రీరామ్మూర్తి మింది రామకృష్ణ, పసుమర్తి గౌరీ తదితరులు పాల్గొన్నారు..

# అభ్యుదయ పాఠశాలలో విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ క్లాసులు ....





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు స్థానిక అభ్యుదయ హైస్కూల్ లో విద్యార్థినులకు సోమవారం నుంచి తైక్వాండో కోచ్ ఎం సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ తరగతుల ను బొబ్బిలి డీఎస్పీ జి. భవ్యరెడ్డి ప్రారం భించారు.ఈ సందర్భంగా బొబ్బిలి డీఎ స్పీ జి.భవ్యరెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ఆడపిల్లల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుంద ని జాగ్రత్తగా ధైర్యంగా వ్యవహరించాల ని సూచించారు.ఈ శిక్షణ 10 రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో అ భ్యుదయ విద్యాసంస్థల కరస్పాండంట్ ఎం.కూర్మినాయుడు (నాని) ప్రిన్సిపాల్ చింతా శారద, ఉపాధ్యాయులు,తైక్వాం డో శిక్షకులు ఉమామహేశ్వరరావు, హేమంత్ లు పాల్గొన్నారు..

# ప్రాణాలపై ఆశ వదులుకున్న.. మంత్రి సుభాష్ ప్రాణభిక్ష పెట్టారు

**- ఎనీమియా బాధితునికి రూ.5 లక్షల సీఎంఆర్ఎఫ్ సహాయం**

**-ఎల్ఓసి ద్వారా బాధితునికి భరోసా ఇచ్చిన మంత్రి సుభాష్**

కాజులూరు

ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ )ఎంతోమంది ప్రాణాలను కాపాడుతోంది అనటానికి ఇదొక నిదర్శనం. అరుదైన అప్లాస్టిక్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న బాధితునికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కొండంత అండగా నిలిచి సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి నుంచి రూ.5 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి) అందించి బాధితునికి బాసటగా నిలిచారు. వివరాల్లోకి వెళితే కాజులూరు మండలం పల్లిపాలెం కు చెందిన ముడికి తిరుపతిరావు గత 18 సంవత్సరాలుగా ఎప్లాస్టిక్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్నాడు. దీనికి వైద్యులు ఆపరేషన్ చెయ్యాలనీ, దీనికి రూ 12 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. పేదరికంలో ఉన్న తిరుపతిరావు ఆపరేషన్ చేయించుకునే స్తోమత లేక గత 18 సంవత్సరాలుగా ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. సాయం కోరుతూ రాజకీయ నాయకులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నాడు. కానీ ఏ ఒక్క నాయకుడు కనికరించలేదు. రక్తదాతలు, బ్లడ్ బ్యాంక్ సహకారంతో నెలలో రెండుసార్లు రక్తం ఎక్కించుకుంటూ ప్రాణాల నిలుపు కుంటూ వస్తున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలతో దారిద్రాన్ని అనుభవిస్తూ బతకీడుస్తున్నాడు. కాజులూరు మండల పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు తన దీనస్థితిని, ఆరోగ్య పరిస్థితిని విన్నవించుకున్నాడు. బాధితుని సమస్యలు విన్న మంత్రి చలించి పోయారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చి రూ. 5 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి ) బాధితునికి అందించారు. తక్షణమే మెరుగైన వైద్యం పొంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధితుడు తిరుపతిరావు మాట్లాడుతూ పేదరికం కారణంగా, మెరుగైన వైద్యం పొందలేక ప్రాణాలపై ఆశలు వదులుకున్నానని, మంత్రి సుభాష్ రూపంలో.. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ ఓ సి పొందటం పట్ల జీవితంపై ఆశ చిగురించిందని ఆనంద భాష్పాలుతో తెలిపాడు. బాధితుడు తిరుపతిరావు మోములో ఆనందం చూసిన స్థానిక ప్రజలు, కూటమి పార్టీ నాయకులు, ఆయన కుటుంబ సభ్యులు మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదల పట్ల, రోగుల పట్ల మానవతా దృక్పథంతో ప్రభుత్వ పరంగాను, వ్యక్తిగతంగాను నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్న మంత్రి సుభాష్ సేవా నిరతిని ప్రజలు కీర్తిస్తున్నారు.



# చెత్తపై పన్ను వేసి.. 85లక్షల టన్నుల చెత్త పెట్టి పోయారు

**- వైసీపీపై మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి విమర్శలు**

**- డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ పనుల్ని ఆకస్మికంగా తనిఖీ**

**- డంపింగ్ యార్డ్ స్థానంలో అద్భుతమైన పార్కును ఏర్పాటు చేస్తాం.. మంత్రి నారాయణ**

**- 30ఏళ్ల డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపిస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- ఏపీలో 6 క్రష్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు తీసుకొస్తున్నాం.. పట్టాభిరామ్**

రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో చెత్త పన్ను వేసి, 85 లక్షల టన్నులు చెత్త పెట్టి పోయారని.. వైసీపీపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ విమర్శలు చేశారు. అనంతపురం డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయోమైనింగ్ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, స్వచ్చాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ లతో కలిసి ఈ పనులను పరిశీలించారు. రోజుకి ఎంత చెత్త తరలిస్తున్నారు.. ఇప్పటివరకు ఎంత పూరైంది, మిగిలిన వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారన్నది మంత్రి నారాయణ ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నిన్నటి వరకు 78 వేల టన్నుల చెత్తను క్లియర్ చేశారని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దీనిని తరలిస్తున్నట్లు చెప్పారు. ఈ డంపింగ్ యార్డ్ స్థానంలో పార్క్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి అడిగారని.. కచ్చితంగా ఇక్కడ ఒక అద్భుతమైన పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి.. కలెక్టర్ ఇతర అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో అమృత్, స్వచ్చాంధ్ర కార్పొరేషన్ కింద కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు వచ్చినప్పటికీ దానిని రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిధులు ఇవ్వకుండా అభివృద్ధికి ఆటంకంగా మార్చారన్నారు. ప్రస్తుతం ఈ రెండు ప్రాజెక్టుల కింద పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యం కింద నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు పెట్టి.. ఖజానా ఖాళీ చేసి వెళ్లినా.. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి సూపర్ హిట్ చేశామన్నారు. మిగిలిన హామీలు కూడా కొద్ది రోజుల్లోనే అమలు చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్తను పూర్తిగా తరలిస్తున్నట్లు చెప్పారు. వైసిపి ప్రభుత్వం లో రెండు లక్షల టన్నుల మేర చెత్త ఉంటే.. దానిని తరలించామని రికార్డుల్లో చూపి డబ్బులు కాజేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారాయణ చొరవతో ఇక్కడ బయో మైనింగ్ పనులు మొదలు పెట్టమన్నారు. ప్రస్తుతం నాలుగు మిషన్లతో పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే 60 శాతం చెత్త తరలించినట్లు చెప్పారు. 85 లక్షల టన్నుల చెత్తను అక్టోబర్ 2 నాటికి తరలించి డంపింగ్ యార్డ్ స్థానంలో పార్కు తీసుకొస్తామన్నారు. దీనిపై స్థానిక ప్రజలు తమ కార్యాలయానికి వచ్చి కూడా ధన్యవాదాలు చెబుతున్నారన్నారు. నగర ప్రజలకు ఇంత మంచి చేస్తున్న మంత్రి నారాయణకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పేరుకుపోయిన చెత్తను తరలిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం మంత్రి నారాయణ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఇప్పటికే 90 శాతం చెత్తను ప్రాసెస్ చేసి సాలిడ్ వేస్ట్ ను సిమెంట్ ఫ్యాక్టరీలు ఇతర వాటికి తరలిస్తున్నట్లు చెప్పారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ కింద రాష్ట్రంలో ఆరు వెస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లను తీసుకొస్తున్నట్లు చెప్పారు.





దీని ద్వారా క్లస్టర్ల పరిధిలో ఎక్కడా చెత్త లేకుండా చేసి దేశంలోనే ఏపీని రోల్ మోడల్ గా నిలబెడుతామన్నారు. రాష్ట్రంలో ప్రతి పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మారుస్తామని వారు స్పష్టం చేశారు..

# రోడ్డు ప్రమాదంలో టీడీపీ సీనియర్ నేతకు తీవ్ర గాయాలు

దేవిపట్నం సెప్టెంబర్ 8( ఎల్లో సింగం ప్రతినిధి ):

మండలంలోని కుటకరాయి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాదాల చంద్రారెడ్డి ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన కాలు విరిగింది. ఆయనతో పాటు ప్రయాణిస్తున్న ఆయన భార్య వెంకటలక్ష్మి, ఆడబిడ్డ దయానా శ్రీదేవిలకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. సెప్టెంబర్ 7, ఆదివారం రోజున సాదాల చంద్రారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి రంప చోడవరం సంతకు వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో రంపచోడవరం వైపు నుంచి వచ్చిన కొందరు యువకులు వారి వాహనాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న పలువురు టీడీపీ నాయకులు ఆసుపత్రికి వెళ్లి చంద్రారెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో పాముగండి మాజీ సర్పంచ్ కోసు లచ్చన్న దొర (అచ్చిబాబు), చొప్పకొండ మాజీ సర్పంచ్ చోళ్ల బొజ్జిరెడ్డి, పాముగండి మాజీ సర్పంచ్ మలుగుల శ్రీనివాసు, పాముగండి సర్పంచ్ కొండ్ల శివారెడ్డి, కాకవాడ సర్పంచ్ కొమరం పండు దొర తదితరులు ఉన్నారు.





## సూపర్ హిట్ బహిరంగ సభను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి



అనంతపురం (చంద్రగిరి) సెప్టెంబర్ 8(ఎల్లో సింగం)

అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి కలసి పరిశీలించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల సుపరిపాలనలో సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేసిన సందర్భంగా ఈ నెల 10 వ తేదీన అనంతపురంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈరోజు అనంతపురంలో సభ ప్రాంగణాన్ని మరియు ఏర్పాట్లను ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి మరియు టిడిపి నాయకులతో కలసి పరిశీలించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.

# చంద్రగిరిలో దొంగ ఓట్లపై సమీక్ష

- టీడీపీ శ్రేణులతో పులివర్తి సుధా రెడ్డి భేటీ
- 20 వేలకుపైగా అనధికార ఓట్లు గుర్తింపు
- స్థానిక నాయకులకు అప్రమత్తత సూచన అధికారుల దృష్టికి సమస్యలు తీసుకురావాలి
- అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

చంద్రగిరి, సెప్టెంబర్ 8(ఎల్లో సింగం):

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి తిరుపతి రూరల్ మండలంలోని క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం తనపల్లిలోని రఘునాథ్ రిసార్ట్స్ లో ఉన్న చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ జనవరి, ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించడంతో పార్టీ శ్రేణులంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గం, ముఖ్యంగా తిరుపతి రూరల్ మండలంలోని నాయకులు తమ ప్రాంతాల్లో జరుగుతున్న పరిణామాలను బాగా గమనించాలన్నారు. తిరుపతి రూరల్ మండలంలో ఇప్పటికీ 20 వేలకుపైగా దొంగ ఓట్లు నమోద్కె ఉన్నట్లు గుర్తించారు. కొన్ని బూత్‌లలో డూప్లికేట్ ఓట్లు అనుమానాస్పదంగా నమోద్కెనట్లు సుధా రెడ్డి తెలిపారు. ఈ విషయంలో మండల, పంచాయతీ, గ్రామస్థాయి నాయకులు చురుకుగా స్పందించి, అలా గుర్తించిన ఓట్లను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అవసరమైతే, జిల్లా స్థాయి అధికారులకు ఈ వివరాలు తెలియజేసి సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇక పరిపాలన విషయానికి వస్తే, గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు కూటమి ప్రభుత్వంలో జరగవని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో నడుస్తున్న ప్రభుత్వం చట్టబద్ధంగా, పారదర్శకంగా పాలన సాగిస్తోందని తెలిపారు. అధికారులపై రాజకీయం హస్తం లేకుండా పరిపాలన సాగుతుందన్నారు.గత ప్రభుత్వంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు, అధికారులు కలిసి గత ప్రభుత్వంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు, అధికారులుకలిసి సహజ వనరులను దోచుకున్నారని ఆరోపించారు. మఠాల భూములు కబ్జా, తుడా నిధుల దుర్వినియోగం వంటి ఘటనలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. అలాంటి అవినీతి, అక్రమాలు కూటమి ప్రభుత్వంలో చోటు చేసుకోబోవని స్పష్టం చేశారు.చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిపై పులివర్తి నాని ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సుధా రెడ్డి తెలిపారు. అన్ని



మండలాలను సమానంగా అభివృద్ధి చేయడం కోసం ఆయన తన శక్తికి మించి కృషి చేస్తున్నారని చెప్పారు. గ్రామ పంచాయతీ స్థాయిలో చిన్న చిన్న సమస్యలను అక్కడి పెద్దలతో చర్చించి, వాటిని పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని మండల నాయకులకు సూచించారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం కల్పించే బాధ్యత పులివర్తి నానిదేనని చెప్పారు. ఇందుకు ఉదాహరణగా పంచాయతీ పరిధిలో వచ్చిన కాంట్రాక్టు పనులను సామాన్య కార్యకర్తలకు ఇచ్చిన విధానంను గుర్తు చేశారు. పార్టీ భవిష్యత్తు విజయానికి అడ్డదిడ్డంగా కాకుండా నియమిత పద్ధతుల్లో కార్యాచరణ ఉండాలన్నదే సమావేశానికి కేంద్ర బిందువయ్యింది. ఈ సమావేశంలో తిరుపతి రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## గురుపూజ దినోత్సవంపై మతద్వేష వ్యాఖ్యలు

- ఎమ్మెల్యే ఆత్మగౌరవానికి దెబ్బ!
- ఫేస్‌బుక్ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు
- గురుపూజ పోస్టుపై మతద్వేష కామెంట్లు
- హోం మంత్రిపై అసభ్య వ్యాఖ్యలు
- కుప్పం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నేతలు
- ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు అవసరం





భావి భారత పౌరులను తీర్చిదిద్ది ఉత్తమ సమాజాన్ని నిర్మించే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. బాపులపాడు మండలం, రంగన్నగూడెం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన సెకండరీగ్రేడ్ టీచర్ బండపల్లి నాగరాజు ఇటీవల జరిగిన గురుపూజోత్సవంలో కృష్ణాజిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికై రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డు తీసుకోవటం జరిగింది. ఈరోజు ఉదయం రంగన్నగూడెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి అధ్యక్షతన బండపల్లి నాగరాజుకు అభినందన సభ ఏర్పాటు చేసి ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ బండపల్లి నాగరాజు నిత్యకృషీవలుడు అని రంగన్నగూడెం పాఠశాలలో డిజిటల్ బోధన ఇంకా పూర్తిస్థాయిలో కార్యరూపంలోకి రాకముందే దాతల సహాయంతో విద్యార్థులకు డిజిటల్ పాఠాలు చెప్పటం స్వయంగా బోధన సామాగ్రి అందించటం తరచు విద్యార్థులను యాత్రలకు తీసుకువెళ్ళి అవగాహన కల్పించటం ద్వారా ప్రత్యేకంగా నిలిచారని, దాతలను చైతన్యపరచి మౌలిక వసతులను సమకూర్చుకోవడానికి విశేషంగా కృషి చేశారని, భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో ఆయన ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికై అవార్డు తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బాపులపాడు మండల విద్యాశాఖ అధికారి రాంబాలసింగ్ మాట్లాడుతూ బండపల్లి నాగరాజు బోధనలో మార్గదర్శకత్వం వహిస్తూ పిల్లల మనసుల్లో మంచి స్థానం సంపాదించారని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషిచేయటం జాతీయస్థాయి ప్రవేశ పరీక్ష ఎన్.ఎం.ఎస్.ఎస్.లో రంగన్నగూడెంకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికవ్వటం, నవోదయ పాఠశాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందే శిక్షణ ఇవ్వటం ద్వారా బండపల్లి నాగరాజు మంచి గుర్తింపు పొందారని కొనియాడారు. సన్మాన గ్రహీత బండపల్లి నాగరాజు మాట్లాడుతూ సింగన్న గూడెం లోని సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చానని, కృష్ణాజిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికవటంలో నాతోపాటు సహోపాధ్యాయులు, పాఠశాల దాతలు, విద్యార్థినీ విద్యార్థుల కృషి కూడా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. జాస్మిన్, సహ ఉపాధ్యాయులు పి.ధనలక్ష్మి, జి.శివనాగరాజు, వి.విజయ తదితరులు ప్రసంగించి బండపల్లి నాగరాజుకు అభినందనలు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు బండపల్లి నాగరాజుకు మెమెంటో అందజేశారు.

## పికిల్ బాల్ ఛాంపియన్ షిప్ విజేత సుజయ్ కృష్ణ రంగారావు...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-




విజయవాడలో రెండు రోజులు పాటు కొనసాగిన ఆంధ్రప్రదేశ్ పికిల్ బాల్ ఛాం పియన్ షిప్ 2025 పోటీలలో మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగా రావు పురుషుల డబుల్స్ విభాగంలో విజేతగా నిలిచారు. జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విశాఖ కు చెందిన ముని అనంత్ తో సుజయ్ కృ ష్ణ రంగారావు జోడిగా పోటీల్లో పాల్గొని పురుషుల డబుల్స్ విభాగంలో దాదాపు 32 టీమ్ లు పోటీ పడ్డాయి. ఫైనల్స్ లో సుజయ్ కృష్ణ రంగారావు జోడీ, విజయ వాడకు చెందిన రోహిత్ ,చరణ్ జోడీని ఢీ కొట్టారు. మూడు సెట్స్ ఉత్కంఠ భరి తంగా కొనసాగాయి. సుజయ్ కృష్ణ రం గారావు అనంత్ జోడీ ఛాంపియన్ టీ మ్ గా నిలిచి గోల్డెన్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. మరోవైపు 50 ం పురు షుల డబుల్స్ విభాగంలో సుజయ్ కృష్ణ రంగారావు, రావు బదరీ జోడీ సత్తా చా టింది. ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మె డల్ ను సాధించారు. ఓపెన్ మెన్స్ వి భాగంలో మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు టీమ్ విజేత గా నిలవడంతో క్రీడాభిమానులు అభినందించారు. 50 ఏళ్ల వయసులో మెన్స్ విభాగంలో విజేతగా సుజయ్ కృష్ణ రంగారావు నిలవడం పికిల్ బాల్ ప్లేయర్స్ కి స్ఫూర్తి దాయకమని ప్రశం సించారు.ఆంధ్రప్రదేశ్ పికిల్ బాల్ అసో సియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పికిల్ బాల్ ఛాంపి యన్‌షిప్ -2025 ఓపెన్ మెన్స్ డబల్స్ మరియు 50ం మెన్స్ డబల్స్ లో మాజీ మంత్రి, ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మ న్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారా వు గోల్డ్ మెడల్స్ సాధించి తన క్రీడా ప టిమను చాటారని పికిల్ బాల్ అసోసి యేషన్ సభ్యులు, ప్రముఖ నాయకు లు,ప్లేయర్స్ మరియు పలువురు అభి నందనలు తెలిపారు. విజయనగరం జిల్లాకు చెందిన మల్లిక్ ,రావు బదరి 35 ం విభాగంలో డబుల్స్ లో సిల్వర్ మెడ ల్స్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. 35ం మెన్ సింగిల్స్ విభాగంలో మల్లిక్ బ్రాంజ్ మెడల్స్ సా ధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. 50ం మెన్ సింగిల్స్ విభా గంలో రావు బదరి ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. పికిల్ బాల్ జాతీయ స్థాయి పోటీలు ఈ నెల 26 తేదీన జమ్మూ లో ఆల్ ఇండియా పికిల్ బాల్ అసోసియేషన్ నిర్వహించనుంది. విజేతలను ఆంధ్రప్రదేశ్ పికిల్ బాల్ అసోసియేషన్ జాతీయ స్థాయి పోటీలకు పంపనుందని మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు తెలిపారు...

## కుప్పం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన చిత్తూరు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పీఎం ప్రకాష్ మాదిగ

కుప్పం సెప్టెంబర్ 08/ (ఏలో సింగం)

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత గురుపూజ దినోత్సవం 2025 సందర్భంగ ఫేస్‌బుక్‌లో చేసిన అధికారిక పోస్ట్‌పై కొంతమంది వ్యక్తులు అనుచిత, అభ్యంతరకర మరియు మతపరమైన ద్వేషాన్ని రెచ్చగొట్టే విధమైన వ్యాఖ్యలు చేశారని.ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాప్రతినిధి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా,సామాజిక వర్గాల మధ్య విభేదాలు, మతపరమైన విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, ఆయన డిమాండ్ చేస్తూ చెప్పారు:సంబంధిత వ్యక్తులపై తక్షణమే కేసులు నమోదు చేయాలి.సామాజిక వర్గాల మధ్య శాంతి భద్రతలు కాపాడేలా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి.. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తప్పనిసరిగా ఉండాలని కోరారు.ఎమ్మార్పీఎస్ నాయకులంతా ఈ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటున్నారు. ఒక ప్రజాప్రతినిధి గౌరవాన్ని కించపరచే ప్రయత్నం మాకు అసహ్యం. నిందితులను చట్టం ముందు నిలబెట్టి, కఠిన చర్యలు తీసుకోవడం వరకు మా పోరాటం కొనసాగుతుంది తెలిపారు ఈ రోజు ఫిర్యాదు చేసిన వారిలో కుప్పం ఎంఎస్పి నియోజకవర్గ కో ఇన్చార్జ్ వెంకటేష్ ఎమ్మార్పీఎస్ కుప్పం మండల అధ్యక్షులు రాజేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ కుప్పం నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ రాఘవేంద్ర మాది ఎంఎస్ పి రామకుప్పం మండల ఇన్చార్జ్ గోవిందప్ప మాదిగ మండల అధ్యక్షులు జయప్ప మాదిగ ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు పలని మాదిగ, వికలాంగుల నాయకులు, ముత్తు మాదిగ,రాము మాదిగలు పాల్గొన్నారు,



# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీష దేవి విజయ్ భాస్కర్

## నిత్యావసర సరుకులు పంపిణీలో లోపాలకు తావివ్వం






**రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):** రేషన్ కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీలో లోపాలు లేకుండా పారదర్శకంగా అమలు చేయాలన్న ద్యేయంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం. శిరీష దేవి విజయ్ భాస్కర్ అన్నారు. మండలంలోని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద తహసీల్దార్ బాలాజీ అధ్యక్షతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఒకే రేషన్ ఒకే నేషన్ పేరుతో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా లబ్ధిదారులు ఎక్కడ ఏయే నిత్యావసర సరుకులు తీసుకున్నారో కూడా తెలుస్తుంద న్నారు. దీని ద్వారా పూర్తి పారదర్శకంగా లోపాలు లేకుండా డీలర్లు కూడా ఎలాంటి అక్రమాలు చేయకుండా ఉంటు%శీ%దన్నారు. ప్రతీ లబ్ధిదారుడు లేదా వారి కుటుంబ సభ్యులు పూర్తి పారదర్శకంగా లోపాలు లేకుండా డీలర్లు కూడా ఎలాంటి అక్రమాలు చేయకుండా ఉంటు%శీ%దన్నారు. ప్రతీ లబ్ధిదారుడు లేదా వారి కుటుంబ సభ్యులు వేలిముద్ర ద్వారా మాత్రమే నిత్యావసర సరుకులు తీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే గతంలో మన నియోజకవర్గం లో తీసుకున్న 13400 చిన్న గ్యాస్ బండలు ఉన్న లబ్ధిదారులు ప్రస్తుతం పెద్ద గ్యాస్ బండలు తీసుకునే వెసలుబాటు కల్పించినట్లు తెలిపారు. వీరికి రూ. 2300/- లు సబ్సిడీ కూడా ప్రభుత్వం చెల్లించి 14.2 కేజీల గ్యాస్ బండలు తీసుకోవచ్చు అని తెలిపారు. అలాగే డివిజన్ వ్యాప్తంగా 186 మంది డీలర్లకు సంబంధిత మిషన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తనకు తెలియ జేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత, బిజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి, మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, AMC వైస్ చైర్మన్ సలాది బాపిరాజు,సీతపల్లి గుడి చైర్మన్ బాపన్న దొర, కారం సింహాచలం, తెదేపా సీనియర్ నాయకులు అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ నిరంజనీ దేవి, ఎంపీపీ బంధం శ్రీదేవి, %గ్రాజ% పండా వెంకటలక్ష్మి, ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి, బాలకృష్ణ, అబ్బులు, జీసీ సీ డివిజన్ మేనేజర్ జయశ్రీ, మండల ప్రత్యేక అధికారి షరీఫ్, జనసేన నియోజకవర్గం ప్రతినిధి కుర్ల రాజశేఖరరెడ్డి, పి. శ్రీనివాస రావు, బీజేపీ నాయకులు విశ్వ రెడ్డి,అధిక సంఖ్యలో కూటమి పార్టీ కార్యకర్త లు పాల్గొన్నారు.

# పూడిపల్లి గ్రామానికి రేషన్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయండి

## దేవీపట్నం తాసిల్దార్‌కి పూడిపల్లి గ్రామస్తులు వినతిపత్రం



**దేవీపట్నం సెప్టెంబర్ 8 (ఎల్లో సింగం ప్రతినిధి):** మండలంలో పూడిపల్లి గ్రామపంచాయతీ, పూడిపల్లి గ్రామానికి రేషన్ ఇవ్వడానికి ప్రత్యేకంగా రేషన్ సబ్ సెంటర్ ఏర్పాటు చేసి రేషన్ ఇవ్వాలని దేవీపట్నం మండలం తాసిల్దార్ వారికి పూడిపల్లి గ్రామస్తులు సోమవారం వినతి పత్రం అందజేశారు. పూడిపల్లి గ్రామంపోలవరం ప్రాజెక్టు ముంపులో గురి కావడంతో 2022 సంవత్సరంలో గ్రామాన్ని విడిచి బయటకు వెళ్ళమని అప్పటికి మా గ్రామం R&R కాలనీ పూర్తి కాకపోవడంతో పంచాయతీలో గ్రామాలైన పరగసానిపాడు మరియు %ూ%. గొందూరు గ్రామాల్లో రేషన్ ఇచ్చేటప్పుడు మేము కూడా రేషన్ తీసుకునే వాళ్ళమని తాసిల్దార్ వారికి తెలియపరిచారు. మేమందరం వివిధ ప్రాంతాల నుంచి రేషన్ తీసుకోవడానికి 20 నుంచి 30 కిలోమీటర్లు రావాల్సి ఉంటుందని మా యొక్క ఇబ్బందులను అర్థం చేసుకొని పూడిపల్లి గ్రామానికి గోకవరం మండలం గోకవరం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పూడిపల్లి R&R కాలనీ నందు రేషన్ సబ్ సెంటర్ ఏర్పాటు చేసి రేషన్ పంపిణీ కార్యక్రమం చేయాలని దేవీపట్నం తాసిల్దారు కె. సత్యనారాయణ గారికి వినతి పత్రం అందజేశారు. దీనికి తాసిల్దార్ కే.సత్యనారాయణ గారు స్పందిస్తూ పరిశీలన చేసి పూడిపల్లి గ్రామానికి రేషన్ సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో పూడిపల్లి గ్రామస్తులు సంతోషంతో దేవీపట్నం తాసిల్దార్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూడిపల్లి గ్రామస్తులు దేవిశెట్టి చక్రపాణి,దేవిశెట్టి నాగరాజు,కాట్రూ చెల్లయ్య,దేవిశెట్టి రాము,ప్రసాద్ సోమరాజు,రమేష్, పూడిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.



**విజయనగరం ఎల్లో సింగం న్యూస్**

ఒక చిన్న పుస్తకం ఒక పెద్ద ఆలోచనకు దారి తీస్తుంది. ఒక అక్షరం ఒక జీవితానికి మార్గదర్శి అవుతుంది. ఈ ఆలోచనలో బాగంగా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు వివిధ సందర్భాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందజేసిన పుస్తకాలను ఈరోజు విజయనగరం పట్టణం 48వ డివిజన్, గాజులరేగలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల, మండల పరిషత్ పాఠశాల (రెగ్యులర్) మరియు మండల పరిషత్ పాఠశాల (స్పెషల్)లకు చెందిన మొత్తం 598 మంది విద్యార్థులకు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడం మాత్రమే కాదు, వారి భవిష్యత్తుపై నమ్మకం కలిగించి వారి కలల్ని నెరవేర్చుకునే విధంగా ప్రోత్సహించాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు.

# అక్షరాస్యతోనే మానవాభివృద్ధి

## పరస్పర అవగాహన... శాంతికోసం ...అక్షరాస్యత

# రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు






**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:** మానవాభివృద్ధికి అక్షరాస్యతే కీలకం అక్షరాస్యత లేకుండా ఏ సమాజం మానవజాతి అభి వృద్ధి చెందలేదని రోటరీ, కారు ణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు అన్నారు.అంతర్జాతీయ అక్షరా స్యత దినోత్సవం సందర్భంగా సోమవారం బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నాయుడు వలస గ్రామంలో అవగాహన, శాంతి కోసం అక్షరాస్యత ర్యాలీని నాయుడువలస సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాజశేఖర్,మహిళా పోలీస్ మాలతి సహకారంతో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద నిర్వ హించిన అవగాహన కార్యక్ర మంలో రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ ప్రతివా రు అక్షరాస్యులు అయినప్పుడే సమాజం అన్నిరంగాల్లో అభి వృద్ధి చెందుతుందని అన్నారు. అక్షరాస్యత అంటే కేవలం చద వటం, వ్రాయడం మాత్రమే కా దని స్వతంత్ర ఆలోచన, సమా చారంతో కూడిన నిర్ణయం తీ సుకోవడమని అన్నారు. ప్రపం చంలో ఏ దేశంలో నైన అక్షరా స్యత సామాజిక,ఆర్థిక పురోగ తికి కీలకమని అన్నారు.ఈ ఏ డాది ఐక్యరాజ్య సమితి బహు భాషా విద్యపై దృష్టిసారించటం ద్వారా అభ్యాసంలో స్థానిక భాషల పాత్రను బలోపేతం చేస్తుందని చెప్పారు. ప్రజలం తా అక్షరాస్యులు అయితేనే మానవాభివృద్ధిలో ముందంజ లో ఉండడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అక్షరాస్యత పెంపునకు చ ర్యలు తీసుకోవాలన్నారు. అక్ష రాస్యత,విద్య , ఆరోగ్యం స్త్రీ సమానత్వంపై కృషి చేయాల న్నారు.విద్యార్థులు ప్లకార్డులు ను ప్రదర్శించారు.ఈ కార్యక్ర మంలో విద్యార్థులు ఏ ఎన్ ఎమ్ భవాని, మాలతి,శేఖర్, పెద్దలు రామినాయుడు తది తరులు పాల్గొన్నారు..

## కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకునికి అరుదైన సన్మానం



**కుప్పం సెప్టెంబర్ 08 /(ఏల్లో సింగం)** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు తెలుగు విభాగాధిపతిగా పనిచేస్తున్న డా. ఏ చంద్రబాబు ఇటీవల చెన్నై ట్రయల్ రన్నింగ్ క్లబ్ నిర్వహించిన 50 కిలోమీటర్ల ట్రయల్ రన్నింగ్ ను మొదటి ప్రయత్నంలోనే 7 గంటల 22 నిమిషాలలో విజయవంతం చేయడం జరిగింది. ఇందుకుగాను చెన్నై ట్రైలర్ రన్నింగ్ క్లబ్ వారు ప్రత్యేక మెడల్ తో సన్మానించడం జరిగింది. అయితే ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొన్న పోటీ దారులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఒక్కరే ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె వి చిదంబరం శాలువాతో సన్మానించడం జరిగింది ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఒక్కరే ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె వి చిదంబరం శాలువాతో సన్మానించడం జరిగింది అధ్యాపకులు, అధ్యాపకేతరులు విద్యార్థులు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# ప్రభుత్వాలూ, అధికారులూ గమనించండి

## జిందాల్ ది భూ దోపిడీ మాత్రమే



**శృంగవరపుకోట, బొడ్డవార 08ఎల్లో సింగం**
స్థానిక బొడ్డవర లో స్థానిక సంస్థల MLC ఇందుకూరి రఘురాజు వీడియో సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా జిందాల్ కంపెనీ మొదటి నుండి రైతులను, ప్రభుత్వాలని ఏ విధంగా మోసం చేసుకుంటూ వచ్చిందో దశల వారీ గా వివరించారు.2005లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వారి హయాం లో జిందాల్ అల్యూమినియం కంపెనికు మరియు మాకవానిపాలెం లో నెలకొల్ప బడుతున్న ANRAKకంపెనీకి ముడిసరుకు అయిన బాక్సైట్ సప్లై చేయడం కొరకు %ఝాీణజ% తో ఒప్పందాలు చేసుకున్నారు అని తెలిపారు. 2006లో పంచాయతీ తీర్మానాలు తీసుకున్నారు, అందులో కూడా కొన్ని సర్వే నెంబర్లకు తీర్మానాలు తీసుకొని వేరే సర్వే నెంబర్ల లో భూములను రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్న వాదన కూడా వినిపిస్తుంది, అది కూడా గతంలో మీ ముందు పెట్టామన్నారు. 2007 డిసెంబర్లో జిందాల్ కంపెనీ భూమి పోయిన రైతులకు %=ఊ=% ప్యాకేజి, ఉద్యోగాలు ,షేర్ లు ఇస్తామని హామీలు లిఖిత పూర్వకంగా ఇచ్చారు అని తెలిపారు.ఇచ్చిన హామీల లో కేవలం ఎకరాకి రెండులక్షలఐదు వందలు మాత్రమే ఇవ్వడం జరిగింది అని అన్నారు. 2008లో కన్వేయన్సు డీడ్ చేసుకున్నారు , అందులో ప్రభుతం 151 ఎకరాలకు మాత్రమే ఎలియనేషన్ చేయడానికి అనుమతి ఇవ్వగా కలెక్టర్ ఒప్పుకున్నారు అని మిగిలిన భూమి కూడా ఎలియనేషన్ చేసారు అని అన్నారు. అయితే ఈ పరిణామాలు తర్వాత జిందాల్ కంపెనీ బాక్సైట్ ఇవ్వలేదు కాబట్టి కంపెనీ పెట్టలేదని కట్టుకథలు చెప్తూ కంపెనీ కట్టకుండా రైతులను ప్రభుత్వాలను మోసం చేసుకుంటూ వచ్చింది అని అన్నారు. కంపెనీ కడితేనే కదా బాక్సైట్ ఇస్తారు అని అన్నారు. అదే సమయం లో ANRAK కంపెనీ మాకవానిపాలెం లో పరిశ్రమలు నెలకొల్పి 5000 మందికి ఉపాధి అవకాశాలు ఇచ్చారని తెలిపారు. జిందాల్ కంపెనీ బాక్సైట్ ఇవ్వలేదు అని కథలు చెప్పగా ANRAK కంపెనీ మాత్రం ఒరిస్సా నుండి బాక్సైట్ తెచ్చుకుని కంపెనీ నెలకొల్పి ఉద్యోగాలు ఇచ్చి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది అని అన్నారు. బాక్సైట్ ఇవ్వలేదని కట్టుకథలు చెప్పిన జిందాల్ కనీసం అనుమతులు పొందిన 90 మెగా పవర్ ప్లాంట్ పెట్టి ఉంటే, ఈ ప్రాంతంలో ఉద్యోగాలు వచ్చేవి కదా అని అన్నారు. 2016లో జీవో నెంబర్ 45 ద్వారా జిందాల్ అల్యూమినియంకి APMDC కు మధ్య జరిగిన బాక్సైట్ సప్లై ఒప్పందం వెనక్కి తీసుకున్నారు అని తెలిపారు .2016 నుండి 2023 వరకు కంపెనీ ఎప్పుడు రాలేదు, 20023 లో %మీావీజు% పార్క్ ఏర్పాటు చేస్తాం అని జి.ఓ నంబర్ 14 తీసుకొచ్చారు అని తెలిపారు.2023 నుంచి 2025 వరకు కంపెనీ రాలేదు. మళ్లీ 2025లో మూడు నెలల క్రితం నుండి ఇక్కడ భూములు చదును చేస్తూ పంటలు నాశనం చేస్తున్నారు అని అన్నారు.ఈ పరిణామాలు బట్టి జిందాల్ కంపెనీ ఆలోచన విధానాన్ని మీ అందరూ అర్థం చేసుకోవాలి అన్నారు. కంపెనీ రాకపోవడం తో 18 సంవత్సరాల కాలంగా భూములు రైతుల ఆదీనము లో ఉంటూ, రైతులు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు అని అన్నారు. ANRAK కంపెనీ చేసిన పని జిందాల్ ఎందుకు చేయలేకపోయిందని అన్నారు. ఇది కేవలం పేద ,అమాయక గిరిజన హరిజనుల దగ్గర తక్కువ ధరలకు భూములు కొట్టేసి ,రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవడమే ఇందులో ఆంతర్యం అని అన్నారు. ఇది కేవలం జిందాల్ కంపెనీ చేస్తున్న భూ దోపిడీ మాత్రమే అని అన్నారు. జిందాల్ ప్రభుత్వాలను అధికారుల ను ఏ విధంగా మోసం చేసిందో గమనించాలి అన్నారు.

# జిందాల్ నిర్వాసితులు - చలో ఢిల్లీ




**శృంగవరపుకోట, ఎల్లో సింగం**
జిందాల్ నిర్వాసితులను రాష్టంలో ఉన్న ప్రభుత్వాలు గానీ ప్రజా ప్రతినిధులు గాని, అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో MLC రఘురాజు నేత్రత్వంలో, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ ఆధ్వర్యంలో సోమవారం అర్ధరాత్రి తర్వాత విశాఖ చేరుకొని అక్కడ నుంచి భారతదేశ రాజధాని ఢిల్లీకి చలో బయలుదేరారు ఈ సందర్భంగా చల్లా జగన్ మాట్లాడుతూ గత 80 రోజులుగా సర్వం కోల్పోయిన జిందాల్ బాదితులు "మా భూమి వమాకు ఇచ్చి" ఆదుకోవాలని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్న రాష్ట ప్రభుత్వ పెద్దల గాని జిల్లా నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు గాని దళిత గిరిజన నిర్వాసితులను కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు జిందాల్ యాజమాన్యానికి అందరూ అనుకూలంగా మారడంతో తమ గోడు వినిపించేందుకు దేశ రాజధాని ఢిల్లీకి బయలుదేరుతున్నట్టు జగన్ తెలిపారు కంపెనీ పేరుతో పేదల వద్ద ఉన్న డీ పట్టా భూములు మొత్తం దోచుకొని నిర్వాసితులకు అన్యాయం చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం ధారుణం అన్నారు భూములు తీసుకున్నప్పుడు ఆ భూముల్లో కంపెనీ కట్టి మీకు ఉపాధి కల్పిస్తాం, అందరికీ ఉద్యోగాలు ఇస్తాం, భూమి విలువకు సరిసమానమైన షేర్లు రూపంలో వాటా ఇస్తాం అని చెప్తేనే పేదలందరూ భూములు ఇచ్చేందుకు సిద్ధపడ్డారని కానీ నేడు నిర్వాసితులను పక్కనపెట్టి ప్రభుత్వ పెద్దలతో జిందాల్ యాజమాన్యం అవగాహన కల్పించుకొని పారిశ్రామిక రియల్ ఎస్టేట్ కు తెగబడ్డంతో దిక్కు తోచని స్థితిలో మూడు నెలలుగా ఆందోళన నిర్వహిస్తున్న అందరూ ఒక్కటై దళిత గిరిజనులను అన్యాయం చేసేందుకు సిద్ధపడుతున్నారని అన్నారు ఇదే విషయాన్ని ఢిల్లీలో ఉన్న కేంద్ర ప్రభుత్వానికి, మానవ హక్కుల సంఘాలకి తెలియజేసేందుకు ఢిల్లీ వెలుతున్నట్టు జగన్ తెలిపారు, ఢిల్లీలో ఆందోళన చేసేందుకు ముందస్తు అనుమతులు కూడా తీసుకున్నామని జగన్ తెలిపారు, నిర్వాసితులు ఉన్న ప్రాంతంలో ధర్నా చేసేందుకు స్థానిక ఏపీ పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా ఢిల్లీ పోలీసులు అనుమతినివ్వడం సంతోషదాయకమన్నారు మా ఢిల్లీ పోరాటం తోటైనా నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు,

# ఆహార పదార్థాలను వృధా చెయ్యొద్దండి

## కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి సెప్టెంబర్ 8 :ఎల్లో సింగం**
నగరంలోని అన్నా క్యాంటీన్లలో అందిస్తున్న ఆహార పదార్థాలను వృధా చేయకుండా కావలసినంత మేరకు బొంచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలను కోరారు. నగరంలోని న్యూ బాలాజి కాలనిలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ను సోమవారం కమిషనర్ పరిశీలించారు. ఆన్లైన్ ద్వారా ప్రజలకు ఇస్తున్న టోకెన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆహార పదార్థాలను వృధా చేయవద్దని ప్రజలను కోరారు. క్యాంటీన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆహార పదార్థాల జాబితా, క్యాంటీన్ అందుబాటులో ఉండే సమస్యలతో కూడిన బోర్డు లు అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని అన్నారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని అన్నారు. ఆహార పదార్థాలు తీసుకునే వారు క్యూ పద్ధతి పాటించాలని అన్నారు. ఆహార పదార్థాలను తగినంత వడ్డించి, వృథా కాకుండా చూడాలని క్యాంటీన్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.

# మా భూములు మాకే సొంతం

## జిందాల్ నిర్వాసితులు

### 79 వ రోజుకు చేరిన జిందాల్ నిర్వాసితుల నిరసన




**శృంగవరపుకోట,బొడ్డవార ఎల్లో సింగం**
జిందాల్ నిర్వాసితుల నిరసన 79 వ రోజుకు చేరింది.నిర్వాసితులు తమ భూమిని ప్రభుత్వం JSW Aluminium Company కోసమని 2007-2008 లో తీసుకుని, భూమి విలువ కి సమానమైన షేర్ లు ఇస్తామని ,ఉద్యోగాలు ఇస్తామని,%=ఊ=% ప్యాకేజి ఇస్తామని వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చి మోసం చేసారని అన్నారు.అయితే భూములు తీసుకున్న నాటి నుండి నేటి వరకూ ఏనాడు కూడా కంపెనీ భూములు పైకి రాలేదు అని అన్నారు. 18 సంవత్సరాలుగా తమ భూములు తాము సాగు చేసుకుంటున్నామని, తమ భూములు తమ ఆధీనం లోనే ఉన్నాయి అని అన్నారు. కేవలం గత మూడు నెలల నుండి మాత్రమే కంపెనీ యాజమాన్యం పోలీసులను పెట్టి దౌర్జన్యం గా తమ పంట పొలాల్లో ప్రవేశించి పంటలను నాశనం చేస్తున్నారని, తమ చెట్లను నరికేస్తున్నారు అని అన్నారు. ఈ విషయం పై న్యాయస్థానము ను సంప్రదించడం జరిగింది అని అన్నారు. న్యాయం తమ వైపు ఉందని, న్యాయస్థానం లో తమ కి న్యాయం జరుగుతుంది అని ధీమా వ్యక్తం చేసారు.మా భూములు జిందాల్ కి ఇవ్వము మా భూములు మాకే సొంతం అంటూ గట్టిగా నినాదాలు చేసారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



**మచిలీపట్నం, ఎల్లో సింగం**
సామాన్య ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, రైతులకు సజావుగా యూరియా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యులకు వ్యవసాయ అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నియోజకవర్గ కేంద్రమైన పెనమలూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ నిల్వగది, , మందుల విభాగాన్ని, సేఫ్ డెలివరీ క్యాలెండరు చార్టును పరిశీలించి డాక్టర్లతో మాట్లాడారు.ఆరోగ్య కేంద్రానికి రోజుకు ఎంత మంది రోగులు వస్తున్నారని, కాన్పులు ఎన్ని జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ప్రశ్నించగా వైద్యులు సాయి లలిత, రాజా సమాధానం చెబుతూ రోజుకు 100 నుండి 150 మంది దాకా రోగులు వస్తున్నారని, నెలకు ఒక కాన్పు జరుగుతుందని కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గంగూరు పవర్ స్టేషన్ నివాసి నలబల వెంకటేశ్వర్లుతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి సరిగా ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎందుకు వచ్చావు అని అడగగా అతను రక్త పరీక్షలు చేసుకునేందుకు వచ్చానన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెనమలూరు మండలం తాడిగడప లోని రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యూరియా సరఫరా, పంపిణీ రికార్డులను పరిశీలించారు. తదనంతరం అక్కడి రైతులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. ఎకరాకు ఎన్ని బస్తాల యూరియా వేస్తున్నారని అడగగా రైతులు సమాధానం చెబుతూ 3 బస్తాల యూరియా వేస్తున్నామని ఇంకా తమకు యూరియా అవసరం ఉందని, పంపిణీ చేయాలని తమ ప్రాంతంలో వ్యాపార పంటలు వేస్తున్నామని యూరియా అవసరం ఎక్కువగా ఉందని జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ మొదట వరి పంటకు యూరియా ఇవ్వాల్సి ఉందని, యూరియా కావలసినంత యూరియా సరఫరా చేస్తామని, రైతులెవరు ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని తెలిపారు ఆ తర్వాతనే ఇతర పంటలకు సంబంధించి ఆలోచిస్తామన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇన్చార్జి డిఎం డీఎంహెచ్వో డాక్టర్ అంబటి వెంకటరావు ఎన్టీఆర్ ఆరోగ్య ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్ కుమార్, పెనమలూరు తహసిల్దారు గోపాలకృష్ణ, డాక్టర్ శ్రీనివాసు మండల వ్యవసాయ అధికారి శైలజ తదితరులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in